

ఘనంగా రోడ్డు భద్రతా మాసోత్సవం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

శిక్షణ సమయంలో డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలపై అవగహన కలిగి ఉండాలని జిల్లా రవాణాధికారి ఆర్.సురేష్ తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా జిల్లా అంతటా అవగహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం ఎపిఎస్ఆర్‌టిసిని సందర్శించి అక్కడ శిక్షణ పొందుతున్న డ్రైవర్లకు అవగహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు తప్పని సరిగా నిబంధనలు పాటించాలన్నారు. అనంతరం హుకుంపేట సమీపంలో రాంగ్ డ్రైవింగ్ చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి వారికి రోడ్డు భద్రతపై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐలు జి.ప్రణీత్‌కుమార్, బి.ఉమామహేశ్వరావు పాల్గొన్నారు.

50 ఏళ్లకే పెన్షన్ ఏదీ..?

- ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీలకు కూటమి హామీ
- రెండేళ్లవుతున్నా పట్టించుకోని ప్రభుత్వం
- హామీ అమలు కోసం ఎదురు చూపులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు ముందుగానే ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీతో పేదల ఇళ్లలో కొత్త సంవత్సర సందడి నెలకొందని కూటమి ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. తెల్లవారుజాము నుంచే ప్రజాప్రతినిధులు, అధికారులు మొన్న డిసెంబరు 31న ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా అర్హత ఉన్నా తమకు పెన్షన్లు అందడం లేదని అధికారులు, పాలకుల వద్ద అనేకమంది మొర పెట్టుకున్నారు. 50 ఏళ్లు నిండిన వారందరికీ పెన్షన్లు ఇస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా వారి వద్ద పలువురు ప్రస్తావించడం గమనార్హం.

'సూపర్ సిక్స్', 'బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమాల పేరుతో కూటమి నేతలు ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలను ఇచ్చారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూనే పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తామంటూ చెప్పుకొచ్చారు. సూపర్ సిక్స్ పథకాలను పూర్తిగా అమలు చేయకుండానే చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ద్వారా అనేక హామీలను గుప్పించినప్పటికీ ఆచరణలో వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దానిలో భాగంగానే ఇచ్చిన హామీలను గాలికొదిలేసారు. ప్రధానంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీ వర్గాలకు 50 ఏళ్లు నిండిన వెంటనే పెన్షన్ నెలకు రూ.4 వేలు ఇస్తామని వాగ్దానం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ హామీ అమలు కోసం కనీసంగా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వ హయాంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న అన్ని వర్గాల ప్రజలు కూటమి వైపు మొగ్గు చూపారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తారని ఆశగా ఎదురు చూస్తున్నారు. కానీ అందుకు తగ్గట్టుగా కూటమి పాలకులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారనే విమర్శలు అనివర్గాల నుంచీ వినిపిస్తున్నాయి. కొత్త పెన్షన్ల అంశం ఇటీవల కలెక్టర్ల సమావేశంలో చర్చకు వచ్చింది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ 'జిల్లాకు 200 కొత్త పెన్షన్లు ఇవ్వండి. ఎవరికి ఇవ్వాలో మీరే నిర్ణయం తీసుకోండి' అని కలెక్టర్లకు చెప్పారు. అప్పుడు కూడా 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్లు ఇచ్చే అంశంపై బాబు స్పందించలేదు.

ఎదురు చూపులు

కాకినాడ జిల్లాలో 2,71,039 మందికి రూ.116 కోట్ల 88 లక్షల 89 వేలు పెన్షన్లు ప్రతి నెలా అందజేస్తున్నారు. తూర్పు గోదావరిలో 2,34,076 మందికి సుమారు రూ.102 కోట్లు పంపిణీ చేస్తున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 2,41,354 మందికి వివిధ కేటగిరీల్లో పెన్షన్ల కింద రూ.100.51 కోట్లు అందిస్తున్నారు. 2011 జనాభా లెక్కలు ప్రకారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సుమారు 54 లక్షల మంది జనాభా ఉన్నారు. ఇందులో పురుషులు దాదాపు 26న్నర లక్షల మంది, మహిళలు 27.5 లక్షల మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 51 నుంచి 60 సంవత్సరాల లోపు పురుషులు, మహిళలు కలిపి సుమారు 2.50 లక్షల మందికి పైనే ఉంటారని అంచనా. వీరందరికీ నెలకు రూ.100 కోట్లు ఇవ్వాల్సి ఉంది.

పెన్షన్ ఎప్పుడిస్తారో..

నాకు 55 ఏళ్లు నిండాయి. కూటమి ప్రభుత్వం 50 ఏళ్లు నిండిన వారందరికీ త్వరలోనే పెన్షన్ ఇస్తామని నాడు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. నాటి నుంచీ పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నాను. ఉచిత బస్సు పథకం అమలు తర్వాత ఆటో వ్యాపారం పూర్తిగా పడిపోయింది. ప్రభుత్వం పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలి.

- డేవిడ్, ఆటో డ్రైవర్, సామర్లకోట

పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలి

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. దీనిలో భాగంగానే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాలకు 50 ఏళ్లు దాటిన వెంటనే పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీను వెంటనే అమలు చేయాలి. ఏ పనీ చేయలేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాము. పొట్ట నింపుకోవాలంటే కష్టంగా ఉంది.

- పిట్ట రాజు, వ్యవసాయ కూలీ, సామర్లకోట.

హామీ అమలుకు ఎదురు చూస్తున్నా

నాకు 52 సంవత్సరాలు వచ్చాయి. ఎన్నికల సమయంలో చంద్రబాబు 50 సంవత్సరాలు నిండిన వారందరికీ పెన్షన్లు ఇస్తామని నమ్మించారు. ఆయన మాటలు నమ్మి కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచాము. కానీ మాకు పెన్షన్లు ఇవ్వడం లేదు.

- రాగం నూక రత్నం, గొల్లప్రోలు.

బాల్య వివాహాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

బాల్ వివాహ్ ముక్త్ భారత్ ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం బిసి హాస్టల్‌లో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఆర్.అనంత ప్రదీప్ మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండక ముందు వివాహం చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు. బాల్యవివాహానికి సహకరించినా, ప్రయత్నించినా లేదా నిర్వహించినా సంబంధిత వ్యక్తులకు రెండేళ్ల వరకూ జైలు శిక్ష లేదా రూ.లక్ష వరకూ జరిమానా లేదా రెండూ విధిస్తారని తెలిపారు. విద్యార్థులు బాల్యవివాహానికి గురయ్యే పరిస్థితి ఎదురైతే తప్పనిసరిగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ జి.క్రాంతిలాల్ మాట్లాడుతూ సమాజంలోని పరిస్థితులను అవగాహన చేసుకొని జాగ్రత్తగా జీవించాలన్నారు. బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం వివరాలు తెలిపారు. ఎక్కడైనా బాల్యవివాహాలు లేదా బాలలపై వేధింపులు ఉంటే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ నంబర్లు 100 లేదా 112లకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ బి.రాజ్‌కుమార్, హాస్టల్ వార్డెన్ అబ్దుల్ షకూర్, పారా లీగల్ వాలంటీర్ జి.దినేష్ కుమార్ పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో మాట్లాడుతున్న అనంత ప్రదీప్

కొవ్వూరు కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలు, అనర్థాల గురించి 9వ అదనపు సెషన్స్ జడ్జ్ ఎం.అనురాధ సూచించారు. న్యాయవాదులు వై.ప్రకాశరావు, పి.హరీష్, పివిపి.లక్ష్మి, ప్రిన్సిపల్ జె.సునీత. ఐ.నాగజ్యోతి పాల్గొన్నారు.

పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-సీతానగరం

సీతానగరం, బొబ్బిల్లంకలో పట్టాదారు పాస్‌బుస్తకాలను రాజానగరం ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ శనివారం పంపిణీ చేశారు. పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ ఈ పంపిణీ ప్రక్రియలో భాగంగా రైతుల వేలిముద్రల ఆధారంగా ఈ-కేవైసీ నిర్వహించి, వెబ్‌ల్యాండ్ రికార్డులతో సరిపోల్చిన తర్వాతే 110 పుస్తకాలను అందజేశారు. పాస్‌బుస్తకాల్లో ఏవైనా అక్షర దోషాలు లేదా తప్పులు ఉంటే వెంటనే రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలోనే వాటిని సవరించేలా చర్యలు చేపట్టారు. జనవరి 2 నుండి 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న ఈ గ్రామసభల ద్వారా రైతులకు తమ భూములపై పూర్తిస్థాయి హక్కులు, భద్రత కల్పించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీనివాస్, స్థానిక రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ బలరామకృష్ణ

ఎన్ఎస్ఎఫ్‌డిసి రుణాలకు వడ్డీ మాఫీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఎన్ఎస్ఎఫ్‌డిసి, ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి పథకాల కింద రూణాలు తీసుకున్న లబ్దిదారులకు వడ్డీ మాఫీ చేస్తున్నట్లు ఎస్‌సి కార్పొరేషన్ ఇడి జె.సత్యవతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎపి ప్రభుత్వం జిఒ విడుదల జేసిందన్నారు. రుణాలు తీసుకున్న వారు అసలు మొత్తం ఏప్రిల్ 30 లోగా చెల్లిస్తే డిసెంబర్ 31 2025 వరకు వడ్డీ మొత్తం రద్దవుతుందన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 1,158 మంది లబ్దిదారులకు రూ.10.25 కోట్ల వడ్డీ మాఫీ అవుతాదన్నారు. రుణాలు పొందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వాహనాలకు పత్రాలు ఉండాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

బైకులకు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని ఉండ్రాజవరం ఎస్ఐ డి.రవికుమార్ సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం, ఉండ్రాజవరం, తణుకు ప్రధాన రహదారిపై, నెంబర్ ప్లేట్లు, డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా డ్రైవింగ్ చేస్తున్న వారిపై ప్రత్యేక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మైనర్లకు, వాహనాలిచ్చి, నడిపిస్తున్న తల్లిదండ్రులకు రహదారులపై జరుగుతున్న యాక్సిడెంట్ల గురించి అవగాహన కల్పించారు. సరియైన పత్రాలు లేని పలువురికి జరిమానా విధించినట్లు తెలిపారు. వారు తప్పనిసరిగా ఆ జరిమానాను ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. రానున్న సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

కార్టూ'నిజం'



ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం స్థానిక రాజమహేంద్రవరం ప్రభుత్వ కళాశాలలో 'మహిళా విద్యావేత్తల సాధికారత, వృత్తిపరమైన, వ్యక్తిగత సమతుల్యత' అనే అంశంపై సింపోజియం నిర్వహించారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. వారు వృత్తి, వ్యక్తిగత జీవితాన్ని సమతుల్యం చేసుకున్నప్పుడే నిజమైన సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. మహిళలు తమ రాజ్యాంగ హక్కులు, ఆర్థిక అక్షరాస్యత, లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లా మహిళా సంక్షేమ అధికారి టి.శ్రీదేవి, అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్.తులసి మాట్లాడారు. సావిత్రీబాయి పూలే పోరాట స్ఫూర్తి వల్లే నేడు మహిళలు విద్యా రంగంలో రాణిస్తున్నారని తెలిపారు. ప్రొఫెసర్ పి.విజయ నిర్మల, ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె, డాక్టర్ పి.సురేఖ పాల్గొన్నారు.

ఉండ్రాజవరం ఎంఇఒ డి.శారదా జ్యోత్స్న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సక్సేనా రాజు, హెచ్ఎం పి.రామకృష్ణ, యుటిఎఫ్ అధ్యక్షులు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, అసోసియేట్ అధ్యక్షురాలు కెవిఎల్.శిరీష, యుటిఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పెరవలి సావిత్రీబాయి పూలే జయంతి మండల వ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుని జి.అనురాధనుఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. నడిపల్లికోట పాఠశాలలో సావిత్రీబాయి పూలేకు ఘనంగా నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పెనుమాక రాజేష్, వైస్ చైర్మన్ పెనుమాక అమ్ములు, సామాజికవేత్త చిర్రా గోపాలకృష్ణ పాల్గొన్నారు.

నిడదవోలు సభలో మాట్లాడుతున్న జువ్వల రాంబాబు

నిడదవోలు హైస్కూల్లో సావిత్రీబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఐద్వా నాయకురాలు దిద్దే దయామణి, ఉపాధ్యాయులు సావిత్రీ బాయి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ముఖ్య అతిథిగా జువ్వల రాంబాబు పాల్గొని ప్రసంగించారు. ప్రత్తి సువర్ణరాజు, ఉపాధ్యాయులు అంజనీ దేవి, బి.బేగం, రాజ్‌కమల్, రాజకుమారి, రాధిక, నిర్మల, ముత్తయ్య మాట్లాడారు.

రంపచోడవరానికి తమ్మన్న దొర పేరు పెట్టాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

నూతనంగా ఏర్పడిన రంపచోడవరం జిల్లాకు కారం తమ్మన్నదొర పేరు పెట్టాలని ఆదివాసీ మహా సభ న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యనారాయణ డిమాండ్ చేసారు. శనివారం రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్ నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 1839లో బ్రిటిష్ వారిపై దాడి చేసి 12 మందిని హతమార్చిన చరిత్ర ఆయనకు ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయన త్యాగాన్ని గుర్తించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గిరిజనులకు తీవ్ర నష్టం కలిగించిన పేరును గిరిజనుల జిల్లాకు ఏవిధంగా పెడతారని ఆయన ప్రశ్నించారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్వాసితుల విషయమై కొత్త భూసేకరణ చట్టాన్ని, అటవీ హక్కుల చట్టాన్ని, పెసా చట్టాన్ని సమగ్రంగా అమలు చేసి నిర్వాసితులకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేసారు. ఆదివాసీల హక్కుల కోసం పని చేస్తున్న న్యాయవాది ఐలాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిఎస్.అజయ్ కుమార్‌పై అనకాపల్లి పోలీసులు పెట్టిన కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ సభ సభ్యులు జైపాల్ సింగ్ ముండా 123వ జయింతిని పురస్కరించుకుని నేటి నుంచి ఈ నెల 26 రిపబ్లిక్ డే వరకు ఆదివాసీల హక్కుల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అరగంటి నాగిరెడ్డి, కారం శ్రీనివాస్ దొర, ముర్ల నాగమణి, నడిపూడి గాంధీ రెడ్డి, అందాల పోసమ్మ, మడకం సుంకరమ్మ, నూనెం బాబూరావు, కారుకొండ అబ్బాయి రెడ్డి, సరియం విజయ రత్న కుమారి, గిన్నేపల్లి వెంకట రెడ్డి, వేట్ల ముత్యాలరెడ్డి, జర్తా సరస్వతి పాల్గొన్నారు.

ఆయుధాగారం ఏర్పాటు నిలిపివేయాలి

ప్రజాశక్తి-గోపాలపురం

రైతులకు జీవనాధారమైన భూమిలో నావికాదళ ఆయుధగారం నిర్మాణం చేస్తే తమ బతుకులు రోడ్డుమీద పడతాయని ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజుకు పలువురు రైతులు కలిసి వారి గోడు విన్నవించారు. శనివారం గోపాలపురం మండలం, కొయ్యలగూడెం మండలానికి చెందిన పలువురు రైతులు గోపాలపురంలో ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజును కలిసి వారి సమస్యను వివరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కొయ్యలగూడెం మండలంలో, గోపాలపురం మండల పరిధిలోని పలు గ్రామాల పరిధిలో భూముల్లో కేంద్ర రక్షణ శాఖకు సంబంధించిన నౌకాదళ ఆయుధగారాన్ని నిర్మిస్తున్నట్టు ఇటీవల కథనాలు వచ్చాయని తెలిపారు. ముందుగానే అక్కడ రైతులతో సంప్రదింపులు జరిపి భూములు ఇవ్వడానికి స్థానిక నాయకులు రైతులను ఒప్పించారని వస్తున్న వార్తలు అవాస్తమని అన్నారు. తమకు ఎటువంటి సమాచారం లేదని తెలిపారు. ఇప్పటికే తమ భూముల మధ్య నుంచి చింతలపూడి కాలువ భూమి పోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా వెంకటేశ్వరరావు, ఇళ్ల గంగరాజు, చల్లా దుర్గారావు, మింటి రామకృష్ణ, వీరమల్ల వెంకటేశ్వరరావు, చల్లా వెంకట రామకృష్ణ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి- గోపాలపురం

దశలవారీగా నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తామని అందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా కలిసి పని చేయాలని ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, ఎంపిడిఒ జి.రాజమనోహర్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రభుత్వ ఆసుపత్రులకు వివిధ గ్రామాల నుంచి వచ్చే పేద ప్రజలకు రూ.ఐదుకే కడుపు నింపేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నామని, క్యాంటీన్ పనులు ముగింపు దశలో ఉన్నాయని, ఈ నెలలో ప్రారంభిస్తామని తెలిపారు. గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, గోపాలపురంలో రెండు కమ్యూనిటీ హాల్స్ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని, దశలవారీగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, తహశీల్దారు ఎంవి.సాయిప్రసాద్, వైస్ ఎంపిపి వంగ నారాయణమ్మ, బాదిన వెంకటేశ్వరమ్మ, సొసైటీ అధ్యక్షుడు వడ్లమూడి రమేష్, కాకర్ల రామ తులసి, ముత్యాల పద్మప్రియ, సర్పంచ్ దాకే గంగారాణి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వెంకటరాజు

అభివాదం చేస్తున్న సిఐటియు నాయకులు

సిఐటియు సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-నిడదవోలు

విశాఖపట్నంలో నిర్వహిస్తున్న సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్, మెప్మా, ఆర్‌పిల సంఘం గౌరవాధ్యక్షుడు జువ్వల రాంబాబు పిలుపు ఇచ్చారు. సభ ఆఖరి రోజు ఆదివారం విశాఖపట్నంలో లక్షలాది మందితో కార్మిక ఉద్యోగులతో మహా ప్రదర్శన అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తారని తెలిపారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు దిద్దే దయామణి, టి.చిరంజీవి, బి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-కొవ్వూరు

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకుని ఆకలితో అలమటించే నిరుపేదలకు అన్నదానం చేయాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పెనుమాక జయరాజు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ హంగర్స్ డే సర్వీసెస్ వారోత్సవాల్లో భాగంగా శనివారం కొవ్వూరులో ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగులు, సహాయకులకు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు జయరాజు ఆర్థిక సాయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రపంచంలో సెకండ్‌కు ఒకరు ఆకలితో మరణిస్తున్నారన్నారు. ఆకలి బాధను తట్టుకోలేక ఎంతోమంది అభాగ్యులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ పేదల ఆకలిని తీర్చడంలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలడుగుల లక్ష్మణరావు, యనమదల సుబ్రహ్మణ్యం, పాలెంపాటి చినబాబు, బూరుగుపల్లి వెంకటేశ్వరరావు, గోలి వెంకటరత్నం, మహమ్మద్ హుస్సేన్, ఉప్పులూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీతత్వం అవసరం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని, వీలున్న అన్ని పోటీ పరీక్షల్లోనూ పాల్గొనాలని డిఇఒ కంది వాసుదేవరావు హితవు పలికారు. స్థానిక ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి సెకండరీ లెవెల్ స్పెల్ బి పోటీలలో విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ స్పెల్ బి పోటీ పరీక్ష వల్ల ఆంగ్ల భాషా నైపుణ్యం పెరుగుతుందన్నారు. విద్యార్థులను చక్కగా తయారుచేసి పోటీలకు పంపించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. జిల్లాలోని ఉన్నత పాఠశాలలో 6, 7, 8,9 తరగతుల నుండి, మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు ఈ స్పెల్ బి పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఎఎంఒడి గౌరీ శంకరరావు, డిసిఇబి సెక్రెటరీ దేవా అనిత, ఎస్‌కెవిటి ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎంవిఎం.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థులకు న్యాయ అవగాహన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

లూయిస్ బ్రెయిలీ జయింతిని పురస్కరించుకుని బ్రెయిలీ డే కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో వికలాంగ విద్యార్థులకు శనివారం అవగహన కల్పించారు. స్థానిక కోటిపల్లి బస్టాండ్ సమీపంలోని జియోన్ వికలాంగుల పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వికలాంగులతో ఆమె మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వికలాంగును తక్కువగా చూడరాదని, వారికి సమాజంలో అందరిలాగే సమాన హక్కులు ఉన్నాయని అన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖ సహకారంతో విద్యార్థులకు బ్రెయిలీ స్టిక్స్ పంపిణీ చేసారు. తేజ అనే విద్యార్థి అభివృద్ధి చేసిన థర్డ్ ఐ యాప్‌ను ఆమె ఆవిష్కరించారు.

తాడిపర్రులో నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని తాడిపర్రులో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు శనివారం తెలిపారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తణుకు, రాజమహేంద్రవరం నుంచి వైద్య నిపుణులు ఈ శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉచిత పరీక్షలు నిర్వహించి, రోగులకు అవసరమైన మందులు పంపిణీ చేస్తారన్నారు. అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న ప్రతి ఒక్కరు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

ఆర్‌టిసి కార్గో సేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కొవ్వూరు

ఎపిఎస్‌ఆర్‌టిసి అందిస్తున్న పార్సిల్ కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొవ్వూరు డిపో మేనేజర్ ఎన్.ఎ.నాయక్ తెలిపారు. శనివారం కొవ్వూరు మెయిన్ రోడ్డులో ఆర్‌టిసి కార్గో సేవలపై భారీ ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు పట్టుకుని మైక్ ద్వారా కార్గో సేవలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. పది కిలోమీటర్ల లోపు 50 కిలోల వరకు పార్సిల్స్‌తో పాటు, కార్గో సేవలను ఆర్‌టిసి అందిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 80 ముఖ్యపట్నాల్లో ఆర్‌టిసి కార్గో సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. పార్సిల్స్‌తో పాటు ట్రాకింగ్ సిస్టం అందుబాటులో ఉందన్నారు. తక్కువ ధరలకే కార్గో సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేరాలు ఘోరాలు

దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి – గొల్లప్రోలు

ఒక వ్యక్తిపై దాడి చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పట్టణంలోని రంగపు చెరువు వీధికి చెందిన అంబటి సంతోష్, అతని తండ్రి సుందర్‌రావుతో ఘర్షణకు దిగారు. ఈ నేపథ్యంలో అదే ప్రాంతానికి చెందిన సింగులూరి లాజర్ వారిద్దరి మధ్య ఘర్షణను అడ్డుకునేందుకు ప్రయత్నించాడు. దీంతో ఆవేశానికి ప్రయత్నించగా అతనిపై అంబటి సంతోష్ బీరు బాటిల్తో దాడి చేసి గాయపరిచాడు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. బాధితుడు లాజర్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ వెల్లడించారు.

యువకుని ఢీకొన్న కళాశాల బస్సు

ప్రజాశక్తి – జగ్గంపేట

స్థానిక జెవివి జంక్షన్ వద్ద శనివారం ఒక ప్రయివేటు కళాశాలకు చెందిన బస్సు ఒక యువకుడిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..గుర్తు తెలియని యువకుడు జాతీయ రహదారి నుంచి సర్వీస్ రోడ్డుకు వెళ్తుండగా ఎర్రవరం వైపు వెళ్తున్న ఒక ప్రయివేటు కళాశాల బస్సు ఢీకొట్టింది. దీంతో అతను తీవ్ర గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని హైవే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.

అంతర్ జిల్లా నేరస్తుడు అరెస్టు

ప్రజాశక్తి – నిడదవోలు

జిల్లాలోని పలు ప్రాంతాల్లో దొంగతనాలు చేసిన అంతర్ జిల్లా నేరస్తుని అరెస్ట్ చేసినట్లు నిడదవోలు సిఐ పివిజి.తిలక్ తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ నిందుతుని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి బంగారు, వెండి ఆభరణాలు, నగదు, బైకు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అతడిపై ఇప్పటికే 30 పాత కేసులు ఉన్నాయని, చెడు అలవాట్లకు బానిస కావడంతో అప్పుల పాలై, కుటుంబ పోషణకు దొంగతనాలకు పాల్పడుతున్నాడన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న మంత్రి సుభాష్

పురోహితునికి రూ.10 వేల సాయం

ప్రజాశక్తి – రామచంద్రపురం

ద్రాక్షారామంలోని పురోహితుడు కావుటూరి సీతారాం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేల సాయం శనివారం అందజేశారు. సీతారాం గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. ఆయన ఆర్థిక స్థితిగతులను తెలుసుకున్న మంత్రి సుభాష్ పురోహితునికుటుంబ జీవనం కోసం ప్రతి నెల రూ.10 వేలు సాయం చేస్తానని ఇచ్చారు. గత నాలుగు నెలలుగా ఆర్థిక సహాయం అందిస్తున్నారు. మంత్రి మాట్లాడుతూ పేద పురోహితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే పేద పురోహితులకు నెలకు గౌరవ వేతనం కింద రూ. 3 వేలు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దాతలు ఇచ్చిన రూ.లక్ష నగదును ఇఒకు అందజేస్తున్న ఎంఎల్ఎ బండారు

నూకాంబిక ఆలయ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి – ఆలమూరు

చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. శనివారం ఆయన నూకాంబిక అమ్మవారి దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ వీరి అప్పారావు, ఇఒ ఉండవల్లి వీర్రాజు చౌదరి ఆయనకు స్వాగతం పలికారు. అమ్మవారి ఆలయ ముఖ మండప నిర్మాణానికి చింతలూరు గ్రామానికి చెందిన గన్ని సూర్య ప్రభాకర చౌదరి (సూరి బాబు), వెంకటరమణ దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రూ.1,00,116 ఎంఎల్ఎ బండారు సత్యానందరావు చేతుల మీదుగా ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్, ఇఒ కు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఎంఎల్ఎ అభినందించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు వెల్ల గంగరాజు, గన్ని వెంకట్రావు, వెల్ల శేషుబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి దాతల విరాళాలు

ప్రజాశక్తి – మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ శాశ్వత నిత్య అన్న ప్రసాద ట్రస్టుకు శనివారం దాతలు విరాళాలు అందజేశారు. పాలకొల్లుకు చెందిన ఎంసీ కృష్ణ, కవిత దంపతులు, వారి కుటుంబ సభ్యులు అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ శాశ్వత నిత్య అన్న ప్రసాద ట్రస్టుకు శనివారం రూ.10,116, యలమంచిలి మండలం అత్తిలికి చెందిన గొట్టుముక్కల సత్య నారాయణరాజు, కృష్ణవేణి దంపతులు, వారి కుటుంబ సభ్యులు. రూ 10,000, మామిడి కుదురు మండలం గోగన్నమఠంకు చెందిన రవణం శ్రీనివాసరావు, జ్యోతి శ్రీ రామా నాగమణి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.10,116 విరాళాలు సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్య నారాయణరాజు తెలిపారు. దాతలు ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దాతలకు దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారాయణ(చక్రి) శ్రీ స్వామివారి చిత్ర పటాలు, ప్రసాదాలు అందజేశారు.

దాతల కు స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న చక్రి

అర్బన్ పిహెచ్‌సిసొంత భవనానికి సామగ్రి తీసుకువెళుతున్న చెత్త ట్రాక్టర్

చెత్త ట్రాక్టర్‌లో వైద్య పరికరాల తరలింపు

ప్రజాశక్తి – ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలో స్థానిక ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ దగ్గర అద్దె భవనంలో నిర్వహిస్తున్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఇటీవల నిర్మాణం పూర్తి చేసుకున్న సొంత భవనం లోకి శనివారం తరలించే ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా వైద్య పరికరాల సామగ్రిని మున్సిపాలిటీ చెత్తను తీసుకువెళ్లే ట్రాక్టర్‌లో తరలించారు. ఈ దృశ్యం చూసి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో పరిశుభ్రమైన వాతావరణంలో ఉంచాల్సిన వైద్య పరికరాలను అధికారుల నిర్లక్ష్య వైఖరితో చెత్త ట్రాక్టర్ లో తరలించడంతో పేదల ఆరోగ్యం పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరిపై పలువురు విమర్శించారు

అరుణ్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి – ఉప్పలగుప్తం

విలసవిల్లికి చెందిన విఆర్ఒ పెట్టా బాలాజీ రావు కుమారుడు అరుణ్ ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసు ఉద్యోగం సాధించాడు. అరుణ్ శనివారం విలసవిల్లి తన స్వగ్రామానికి వచ్చాడు. గ్రామస్తులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి అతనికి స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహం వద్ద అరుణ్‌కు దుశ్శాలువా కప్పి సత్కరించారు. వారిలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు సలాది సతీష్, నల్లా చంద్ర, నందుల సత, చీకురుమిల్లి సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుని సమస్యలు తెలుసుకుంటున్న డాక్టర్ శ్రీకాంత్

చికిత్స కోసం రూ.15 వేల సాయం

ప్రజాశక్తి – ఉప్పలగుప్తం

సన్నవిల్లికి చెందిన దోనిపాటి సత్తిబాబు కిడ్నీ సమస్య కారణంగా డయాలసిస్ చేయించుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. సత్తిబాబు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి కో–ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ శనివారం అతనిని పరామర్శించారు. కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ రిజిస్ట్రేషన్‌కు అవసరమైన రూ.15వేల సాయాన్ని సత్తిబాబు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపరేషన్ సమయంలో అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. సాయం అందించిన డాక్టర్ శ్రీకాంత్‌కు సత్తిబాబు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి సభ్యురాలు, వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు వంగా గిరిజ కుమారి, వైసిపి నాయకులు గనిశెట్టి సుబ్బారాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి వేళ అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి – సీతానగరం

సీతానగరం ఎస్ఐ రామ్ కుమార్ శనివారం బొబ్బిల్లంక గ్రామంలో ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. గ్రామస్తులకు కీలక సూచనలు చేశారు. గత గణాంకాలను పరిశీలిస్తే జనవరి నుండి మార్చి మధ్య కాలంలో దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని ఎస్ఐ తెలిపారు. సంక్రాంతి సెలవులకు ఊరు వెళ్లే వారు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని, అలా సమాచారం ఇచ్చిన ఇళ్లకు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ కెమెరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. బొబ్బిల్లంక గ్రామం హైవేకు దగ్గరగా ఉండటం, మండల ముఖద్వారం కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామ పెద్దలు చొరవ తీసుకుని ఉమ్మడిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యువతకు రోడ్డు భద్రత, మాదకద్రవ్యాలపై హెచ్చరికలు చేశారు. యువత తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ప్రాణ రక్షణకు మార్గమని తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, ఒకవేళ ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నా, వాడుతున్నా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీనివాస్, బొబ్బిల్లంక గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రెయిలీ దినోత్సవం

ప్రజాశక్తి – పెద్దాపురం

స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాలలోని భవిత కేంద్రంలో శనివారం ప్రపంచ బ్రెయిలీ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. భవిత సహిత ఉపాధ్యాయుడు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఇఒ విఆర్‌కె.చౌదరి, హైస్కూల్ హెచ్‌ఎం రమేష్ పాల్గొని మాట్లాడారు. లూయిస్ బ్రెయిలీ రూపొందించిన బ్రెయిలీ లిపి అంధుల జీవితాలలో ఆత్మస్థైర్యం నింపిందన్నారు. విద్యార్థులతో కేక్ కటింగ్ చేయించాం

ఎరువుల అధిక వినియోగం తగదు

ప్రజాశక్తి – గొల్లప్రోలు

ఎరువులను అధికంగా వినియోగిం చడం వల్ల భూసారం తగ్గుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి కెవివి.సత్యనారాయణ తెలిపారు. శనివారం మండలంలోని తాటిపర్తి గ్రామంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్ర మంలో ఆయన మాట్లాడారు. పంటలు తెగుళ్ల భారీ పడకుండా ఎరువులు తగ్గించుకుని ప్రకృతి వ్యవసాయంతో వివిధ రకాల కషాయాలతో తెగుళ్ళ నివారించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి – పెద్దాపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై ఇస్తున్న శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని డిడిఒ ఎం.శ్యామల సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం డిప్యూటీ ఎంపిడిఒలు, పంచాయతీ కార్యదర్శులు, ఎఒలు, ఇతర అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహిం చారు. ఈ శిక్షణా తరగతులకు ఎంఒటి లుగా యు.భార్గవ, వి.వెంకటేష్, జ్యోతి, సురేష్ వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కెవి.సత్య నారాయణ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి – తాళ్లరేవు

ఇటీవల కాకినాడ ప్రభుత్వ ఆసు పత్రిలో మృతి చెందిన గర్భిణి పెసింగి మల్లేశ్వరి కుటుంబానికి ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు శనివారం రూ.5 లక్షల చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో గర్భిణి మృతి చెందడం ఎంతో ఆవేదనకు గురిచేసిందన్నారు. ఆమె మృతిపై సిఎం చంద్రబాబు స్పందించి ఆ కుటుంబానికి ఆదుకునేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. ఇందులోభాగంగానే ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షలను బాధిత కుటుంబానికి అందజేయడం జరిగిందని తెలిపారు.

పోలీసుల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి – యానాం

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అంకితాభవంతో పనిచేశారని ఎస్‌పి వరదరాజన్ కొనియాడారు. శనివారం స్థానిక ఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు చూపిన చొరవ వల్ల నూతన సంవత్సర వేడుకల్లో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జరుపుకున్నారన్నారు. ప్రజలను ఆయన అభినందించారు. అనంతరం ఎస్‌పి వరదరాజన్‌ను ఎస్ఐలు ఘనంగా సత్కరించారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడు సహస్రకారం మృతి

ప్రజాశక్తి – కాట్రేనికోన



సహస్రకారం(ఫైల్)

కాట్రేనికోన గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎం.సహస్రకారం (85) వృద్ధాప్యంతో శనివారం ఉదయం మరణించారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాట్రేనికోన, కందికుప్ప హైస్కూల్ నందు ఆయన హెచ్‌ఎంగా పనిచేశారు. , వృక్షశాస్త్రంలో మంచి ప్రావీణ్యం సంపాదించారు. తన శరీరానికి అవసరమైన మందులు, ఇతర వస్తువులను తానే స్వయంగా తయారు చేసుకునేవారు. గ్రామీణ ప్రాంతంలో పలువురికి వైద్యం కూడా చేసేవారు. ఆయన మృతి తీరనిలోటు పలువురు పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాప సూచికంగా స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాలకు సెలవు ప్రకటిం చారు.

సిఐటియు మహాసభకు తరలి రావాలి

ప్రజాశక్తి–రాజమహేంద్రవరం సిటీ

విశాఖపట్నంలో నిర్వహించే సిఐటియు 18వ మహా సభలను జయప్రదం చెయ్యాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బివిఎన్.పూర్ణిమరాజు పిలుపు నిచ్చారు. శనివారం దివాన్‌చెరువు పంచాయితీ పారిశుధ్య కార్మికుల సమావేశం సిఐటియు కార్యాలయం వద్ద యూనియన్ అధ్యక్షుడు రెడ్డి గణపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పూర్ణిమరాజు మాట్లాడుతూ సిఐటియు 18వ మహా సభ విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకూ నిర్వహిస్తామన్నారు. చివరి రోజు జరిగే రెడ్ మార్చ్ అనంతరం భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ మహా సభకు తూర్పు గోదావరి జిల్లా నుంచి పారిశుధ్య కార్మికులంతా హాజరై విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాలింకి లాజర్, తాళ్ళపూడి మంగ, సతీష్, వసంతాలు, గౌరి, విజయ్ బ్రహ్మరాజు పాల్గొన్నారు.

మల్లవరంలో ముక్త్ భారత్ అభియాన్

ప్రజాశక్తి–గోకవరం

మల్లవరంలో ఇంటెన్సిఫైడ్ టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎక్సరే క్యాంపు నిర్వహించారు. దీనిలో భాగంగా కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ నిఖిత మాట్లాడుతూ టిబి రహిత సమాజాన్ని తీర్చిదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. టిబి అంతానికి అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. సామాజిక బాధ్యతగా ఆర్థిక స్థోమత కలిగిన వారు నిక్షయ్ మిత్రగా చేరి టిబి వ్యాధిగ్రస్తులకు పోషకాహారం అందించి చేయూతనివ్వాలన్నారు. గ్రామాల్లో వలనరబుల్ గ్రూప్ ప్రజల్లో డయాబెటిక్, పొగాకు ఉత్పత్తుల వాడే వారికి, మద్యపానం చేసేవారికి ఇతరత్రా వ్యాధులు ఉన్నవారికి, 60 ఏళ్లు పైబడిన వారికి, గతంలో టిబి మందులు వాడిన వారికి, వారి కుటుంబ సభ్యులకు, కళ్లె పరీక్షలు, 40 మందికి ఎక్సరేలు తీసి వ్యాధి నిర్ధారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. కావున దగ్గు, ఇతర టిబి లక్షణాలతో బాధ పడుతున్న వారు పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. అనంతరం స్థానిక ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇ.అర్జున్, పి.నూకరాజు వార్డ్ సభ్యులు ఎస్‌టిఎస్.శ్రీనివాస్, అమృత, హెల్త్ అసిస్టెంట్ రమణ, ఎల్‌హెచ్‌పిలు దినేష్‌కుమార్, మాలతి, ఎఎన్ఎం చిన్నమ్మి, ఆశా వర్కర్లు వరలక్ష్మి, రత్నం పాల్గొన్నారు.

మందేశ్వర స్వామి ఆదాయం రూ.3.91 లక్షలు

ప్రజాశక్తి కొత్తపేట

మండలంలోని మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వివిధ సేవల రూపేణా రూ.3,91,167 ఆదాయం వచ్చినట్లు సహాయ కమిషనర్, ఇఒ దారపురెడ్డి సురేష్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తైలాభిషేకాలు, వివిధ సేవలు టికెట్ వివరాలు ముఖమండపం రూ.23,800, ఏకాదశరుద్రాభిషేకం రూ.55, 250, మహాన్యాస పూర్వకతైలభిషేకం రూ.52,150, స్వయం హోమం రూ.4 వేలు, ఆయిల్ పోసుకొని దర్శనం రూ.21,840, తిలదానం రూ.300, శాంతి హోమం రూ.1500, మహాన్యాస పూర్వకతైలభిషేకం(పరోక్షసేవ), అన్నప్రసాదం విరాళాలుగా రూ. 51, 207, పరోక్షపూజలు ద్వారా1,79,800 వచ్చిందని తెలిపారు

సిసి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి–తాళ్లపూడి

అన్ని వర్గాల సంక్షేమంతో పాటు పల్లె సీమల అభివృద్ధికి తమ కూటమి ప్రభుత్వం ప్రణాళికల సిద్ధం చేసి అమలు చేస్తోందని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని పోచవరంలో పల్లె పండుగ 2 కింద సుమారు రూ.6 లక్షల ఖర్చుతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎంఎల్ఎ శనివారం భూమి పూజ చేశారు. గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న గోకులం షెడ్లను ఈ ఎంఎల్ఎ ప్రారంభించారు. అనంతరం రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు లక్ష్మీ లావణ్య, ఎపీడీ నాగమహేశ్వరరావు, ఎపిఒ రమాదేవి, టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గం అధికార ప్రతినిధి నామన పరమేశ్వరరావు, నాయకులు అనపర్తి ప్రసాద్, చలపాటి ప్రకాష్, నీరుకొండ రమేష్, కూచిపూడి గణపతి తదితరులు పాల్గొన్నారు.

చోరీలు, మోసాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి – పెద్దాపురం

రాబోయే సంక్రాంతిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ పి.విజయశంకర్ సూచించారు. శనివారం ఆయన స్థానిక ఆర్‌టిసి బస్ కాంప్లెక్స్‌లో ప్రయాణికులకు చోరీలు, మోసాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాలలో చోరీలు, మోసాలు, చైన్ స్నాచ్చింగులు ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు. పండుగ దినాలలో ఇళ్లకు తాళాలు వేసి ఇతర ఊళ్లకు వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రయాణ సమయాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అనపర్తి ఎంఎల్ఎకు ప్రజావిజేత పురస్కారం

ప్రజాశక్తి – రామచంద్రపురం

అనపర్తి ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి రామచంద్రపురం పట్టణంలోని మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు మోడరన్ ఫౌండేషన్ తరపున శనివారం ప్రజావిజేత పురస్కారం అందజేశారు. ఎంఎల్ఎ రామకృష్ణారెడ్డి తండ్రి మాజీ ఎంఎల్ఎ మూలారెడ్డితో తనకు గల అనుబంధాన్ని జివి.రావు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ మాజీ ఎంఎల్ఎ మూలారెడ్డి చేసిన అభివృద్ధి పరంపరను ఎంఎల్ రామకృష్ణారెడ్డి కొనసాగించడం అభినందన నీయమని పేర్కొన్నారు. అనంతరం ఎంఎల్ఎ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యావ్యాప్తికి విశేషంగా కృషి చేస్తున్న మోడరన్ అధినేత జివి.రావు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో మోడరన్ జూనియర్ కాలేజీ అకడమిక్ అడ్వైజర్ చల్లా శ్రీనివాస్, ఆరికరేవుల సర్పంచ్ రెడ్డి నాగవేణికుమారి, గ్రామ ప్రముఖులు రెడ్డి శ్రీనివాసు, ఇందల వీరబాబు, గంగుమళ్ళ శ్రీనివాస్,కొర్ల వినాయకరావు, బొడ్డు గౌతమ్,తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

నా క్లయింట్ అయినపర్తి సూర్యచంద్ర, తండ్రి : శ్రీనివాస్, డోర్ నెంబర్ 1–30, వేలివెన్ను,ఉండ్రాజ వరం మండలం, తూర్పుగోదావరి జిల్లా,నా క్లయింట్ తాతయ్య గారు అయిన అయినపర్తి సూర్యారావు క్రియ దస్తావేజు 02/12/1969లో 2008/1969 గల డాక్యుమెంట్ నిడదవోలు సబ్‌రిజిస్టర్ ఆఫీస్‌లో రిజిస్టర్ కాబడినది. ఈ ఇల్లు 1984లో అగ్ని ప్రమాదానికి గురికావటం జరిగింది. అందులో ఇంటి దస్తావేజులు కాలిపోయినవి. ఆ దస్తావేజుల కాపీల కోసం 27-06-1994లో నిడదవోలు సబ్ రిజిస్టర్ నందు నకలు తీయడం జరిగింది. నా క్లయింట్ తాతయ్య గారి నుంచి ది 20-03-2021లో 38/2021గల రిజిస్టర్డ్ వీలునామా డాక్యుమెంట్ నా క్లయింట్ తండ్రిగారు అయినా అయినపర్తి శ్రీనివాస్ గారికి ఆస్తి రాయటం జరిగింది.నా క్లయింట్ తండ్రి గారైన అయినపర్తి శ్రీనివాస్ గారు నా క్లయింట్‌కు 23/10/2025 గల తేదిన 7606/2025 గల డాక్యుమెంట్ ను గిఫ్ట్‌డీడ్ రాయటం జరిగింది. నా క్లయింట్ ఇంటి నిర్మాణం కోసం ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ తణుకు నందు లోన్ తీసుకోవటం జరుగుతుంది.నా క్లయింట్ ప్రాపర్టీ మీద ఏవిధమైన అభ్యర్ధన ఉన్నా నాకు 05/01/2026లోగా తెలియచేయవలసిందిగా కోరుతున్నాం.

జంగం వెంకటేశ్వరరావు, అడ్వకేట్, తణుకు కోర్టు, సెల్: 9849559601

In The Court of the IV Addl Junior Civil Judge Rajahmundry
E.P.No.12/2025 in E.P.No.38/2016 in O.S.No.1793/2004

Between:-
Vankayalapati Gangadharam ...Petitioner/D.H.R
And
Kandukuri Sudhakara Rao S/o. Devasahayam, aged 53 years, C/o.Regional Ficaria Training & Research Centre, NICD Weavers Coloney,Rajamahendravara. ...Respondent/JDR

పై నంబరు గ్రంథంలో పైపిటిషన్ పరిహారం నిమిత్తం పై కోర్టువారు అనేక పర్యాయములు దావా సమన్లు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందుపై శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు అమలు జరుపుటకు ది.29-01-2026 తేదిన ఉదయం 10.30ని॥లకు స్వయంగా హాజరు అయ్యి మీ తరుపున ఆక్షేపణలు ఏమైన ఉంటే దాఖలు చేయగలరు. లేనియెడల మీ తరుపున శ్రీ కోర్టువారు పరోక్షముగా ఉత్తర్వులు చేయగలరు.
వాయిదా తేది 29-01-2026

S.V.S.Krishna Prasad
N.S.Ganesh,
Advocates
Rajamahendravaram
Cell.9848067468.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE:RAJAMAHENDRAVARAM
A.S.NO.58/2022

Between:-
Guthula Srikanth ...Appellant
And
Kodi Vijaya Bhaskar (died)And another ...Respondents
Respondent No.2
Kodi Varalakshmi W/o late Kodi Vijaya Bhaskar Hindu, agaed 38 years, House-wife, H/o Pilli Jagadeesh, D.No.3-321-8/1, Shiridi Nagar, Saibaba Temple, Palangi village, Undrajavaram Mandal, W.G.dt.,

Whereas the appellant preferred an appeal against the decree and judgement in O.S.No.126 of 2016 on the file of 1st Addl. Senior Civil Judge, Rajahmundry **dt.28-06-2022** against the respondents for cancellation of the possessory sale agreement cum GPA dt.14-102015 and other reliefs. In spite of taking notices several times you are evading to receive the same. The matter is posted to **21-01-2026** for your appearance. If you fall to appear on **21-01-2026** before the court the Hon'ble Court will set you exparte.

S.Kumar
Advocate
Rajahmundry

ప్రకటన

మాక్లయింటు అయిన కాకినాడ జిల్లా కరప మండలం పెనుగుదురు గ్రామం డోర్‌నెం.4-269రు కాపురస్తులు వనుం సూరిబాబు గారి భార్య వనుం లోవ మాకు యిచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా

మా క్లయింటు తాలాకు యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని పురస్కరించుకుని ఇండిస్ ఇండ్ బ్యాంకు కాకినాడ బ్రాంచినందు రుణము కొరకు దరఖాస్తు చేసుకోనగా అట్టి సమయంలో ఆస్తి తాలూకు దస్తావేజు నెం.1536/2023 సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసు రామచంద్రపురంలో రిజిష్టి అయిన దస్తావేజును పురస్కరించుకుని దరఖాస్తు చేసుకొనగా నదరు రుణము నగరు బ్యాంకు వారు మంజూరు చేసి ప్రోసెస్‌లో వున్నది. గనుక సదరు రుణము మంజూరు చేయుటలో ఎవ్వరికైనా ఎట్టి అభ్యంతరములు ఆక్షేపణలు వున్నయెడల నాకు 10 రోజులులోగా తెలియపర్చగలరు. గడువు అనంతరము వచ్చిన ఆక్షేపణలు నా క్లయింటును ఎంతమాత్రం బైండు చేయుజాలవు.

షెడ్యూలు

కాకినాడ జిల్లా కరప మండలం తాళ్లరేవు సబుడి పెనుగుదురు గ్రామం తాలూకు 4వ బ్లాకులోని చ.గ.80.03లు స్థలం అందు అసెస్‌మెంటు నెం.1065రు డోరునెం.4-196/1రు గల ఆర్.సి.సి. డాబా యింటికి హద్దులు వివరం. **తూర్పు** : ఆ 21.00లు దారి మార్గం, **పడమర** : ఆ 21.00లు షేక్ సుభాన్ సాహెబ్ స్థలం, **ఉత్తరం** : ఆ 34.06 లు చెరువు గట్టు, **దక్షిణం** : ఆ 34.00లు సిసి రోడ్డు, సదరు హద్దుల మధ్యస్థమయిన చ.గ.80.03లు స్థలం అందుల ఆర్.సి.సి. రూఫ్ డాబాయిల్లు అందుల సర్వం సహా

S.RAMAKRISHNA
Advocate&Notary
Kakinada
Kakinada
Dt.3-1-2026
Cell.9848915888

CHANGE OF NAME

I, SATYAVATHI BORUSU, W/o. No. 2612089N Hav Syamala Vara Prasada Kolla, R/o. Atlapadu Village & PO, Nidadavole-Teh, East Godavari - Dist., A.P.-534302 have changed my name from **Satyavathi Borusu** (Existing Name of wife as per official Record) to **Kolla Satyavathi (Proposed /Adapted New name of wife) vide affidavit dated.** Here after called as **Kolla Satyavathi** for all purposes.

IN THE COURT OF HON'BLE Ist ADDL JUNIOR CIVIL JUDGE:KAKINADA
O.S.No.1163/2024

Between:-
State Bank of India Retail Assets, Small & Medium Enterprises Centre, Kakinada Represented by its Manager ...Plaintiff
And
Gloss Blush Beauty Parlor rep by its Proprietor, Mamidisetti Rehana ...Defendant
To.
Gloss Blush Beauty Parlour rep by its Proprietrix Mamidisetti Rehana, D/o. Shaik Rabbani, aged 37 yrs, Busines, D.No.3-237/1, Shop No.11,Patimeeda Road, Beside Gudala Vari Santram, Cheediga, Kakinada Rural Mandal, Kakinada District. ...Defendant

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.09-01-2026 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥10.30ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చు కోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.Lakshmaji Rao(Venu)
Advocate, Kakinada
Cell.9866211196

ప్రకటన

నా క్లయింటు కాకినాడ జిల్లా, పిఠాపురం, బి.ప్రత్తిపాడు గ్రామం కాపురస్తులు కీర్తి కొండలరావు గారి కుమారుడు **కీర్తి అప్పారావు** గారి నాకు ఇచ్చిన సంజాయిషిపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా యీ దిగువ షెడ్యూలు దాఖల ఆస్తి ఒరిజినల్ గా పోతుల వీర్రాజు గారి పూర్వార్జితం ఆస్థికాగా వారు ధర్మిళా సెటిల్మెంటు పెయిర్ అడంగల్లో వారి పేర్న నమోదు కాబడి ధర్మిళా వారు చనిపోగా వారి ముఖ్య వారసులు పోతుల వెంకటస్వామి గార్కిని మరియు వారి సోదరుడుక్కు ధఖలు పడి ధర్మిళా వాళ్ళు 35సం॥ క్రితమే వ్రాసుకున్న వాటాల జాబితా ప్రకారం పోతుల వెంకటస్వామి గార్కి యీ దిగువ షెడ్యూలు దాఖల ఆస్తి ధఖలు పడి ధర్మిళా వారు వారి కుమారుడైన పోతుల సత్యనారాయణ గార్కి దానపట్టా దస్తావేజు నెం. 1947/2009 పిఠాపురం SRO లో రిజిష్టరు కాబడి ఆస్థిని రెవిన్యూ పుస్తకాలలో పట్టానెం. 667గాD-320994 గా వారి పేరు నమోదు కాబడి పాస్ పుస్తకాలను పొందియున్నారు. ధర్మిళా సత్యనారాయణ గారు మరియు వారి కుమారుడు శివరావు యిరువురు కలసి కీర్తి అప్పారావు గార్కి దస్తావేజు నెం.2967/2009 తేది 1-8-2009 రుగా క్రియపరచినారు. సదరు రీత్యా దఖలు పడిన ఆస్థిని వారు RDO కాకినాడ వారి వద్ద Conversion చేసి పర్మిషన్ పొందియున్నారు. సదరు క్రియ దస్తావేజులు రిజిష్టర్ కాలమందు వారి యొక్క సదరు Vendor గారి తాత, పోతుల వీర్రాజు గారి Death మరియు FMC సర్టిఫికెట్లును మా పార్టీకీ యిచ్చియుండలేదు. కావున సదరు ఆస్థిపై ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు బ్యాంకు నుండి లోను తెచ్చుటకు మరియు తనఖాలు, కోర్టు తగాదాలు వున్నయెడల మాకు లిఖిత పూర్వకంగా యీ రోజు లగాయితు 7 రోజులు గడువు వ్యవదిలోగా తెలియపర్చవలెను. లేని యెడల సదరు ఆస్థి నిర్వివాద నిష్పిచి ఆస్థిగా భావించబడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు:- కాకినాడ జిల్లా పిఠాపురం మండలం, పిఠాపురం సబ్‌రిజిష్టర్‌లో చేరిన బి.ప్రత్తిపాడు గ్రామపంచాయితీలో బోగాపురం గ్రామం తాలూకు సర్వేనెం. 86 దాఖల య.0-20ట్లు భూమికి హద్దులు. **తూర్పు:** యీ రోజున రామిరెడ్డి నాగలక్ష్మి గార్కి పి.సత్యనారాయణ గారు విక్రయించిన భూమి. **పడమర:** యీ నెంబరులో మా తాలూకు మిగిలిన భూమి. **దక్షిణం:** వూటా వెంకటేశ్వరరావు గారి భూమి **ఉత్తరం:** వూటా రామకృష్ణ గారి భూమి.

వేగుళ్ళ వెంకటరమణ మూర్తి, అడ్వకేట్,
గాంధీనగర్,కాకినాడ
కాకినాడ, 3-1-2026, సెల్.9866033899

దస్తావేజులు పోయినవి

పూసరపు వెంకటేశ్వరరావు తండ్రి వీర్రాజు డోర్‌నెం.2-11-6/4, శాంతినగర్ ఆపోజిట్ సిద్దార్థ పిల్లల హాస్పటల్,పాటిమీద, నిడదవోలు పట్టణ వాస్తవ్యులు తూర్పుగోదావరి జిల్లా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా స్థలమునకు సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు నెం.2424/1991లు గల ది.15-08-2025 తేదీన ఉదయం 11.00గం॥లకు భీమడోలు సెంటర్ నందు టి త్రాగుటకు కారు ఆపినాము. ఆసమయములో అచ్చట ఒరిజినల్ లింకు డాక్యుమెంటు వున్న కవరు పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. కావునా ఎవరికైన దొరికిన యెడల ఈ దిగువ అడ్రస్‌నకు తెలియజేయవలసినదిగా కోరుచున్నామయు.

పూసరపు వెంకటేశ్వరరావు
తండ్రి వీర్రాజు డోర్‌నెం.2-11-6/4,
శాంతినగర్ ఆపోజిట్ సిద్దార్ద పిల్లల హాస్పటల్,
పాటిమీద, నిడదవోలు.
సెల్.9397112345,9849714575

డాక్యుమెంట్స్ పడిపోయినవి

నర్రా వెంకటజ్యోత్స్న W/o. వెంకటేశ్వరరావు అను నేను చాగల్లు లోని మా బందువులు ఇంటికి వచ్చినప్పుడు మా అమ్మగారి పేరు మీద ఉన్న ఇంటి డాక్యుమెంట్స్ నెంబరు 779/1996 తీసుకొని వచ్చియున్నాను. ఆడాక్యుమెంట్స్ బందువులుకు చూపించి తిరిగి నేను హైదరాబాదు మా ఇంటికి వెళ్ళు ప్రయత్నంలో చాగల్లులో బస్సు ఎక్కుచుండగా నాయెక్క హ్యాండ్ బ్యాగ్ జారి పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు ఫోన్ నెంబరుకు తెలియచేయగలరు.

నర్రా వెంకట జ్యోత్స్న
W/o. వెంకటేశ్వరరావు
ప్లాట్‌నెం.135, హౌస్.నెం.2-23-74/1
HMT Sathavahana Nagar
KPHB Colany, Hyderabad
Cell.9010538599

దస్తావేజులు పోయినవి

పిఠాపురం పట్టణం, మారెమ్మతల్లిగుడి వీధికి చెందిన కరణం రాజేష్ తండ్రి: రాము గారికి పిఠాపురం సబ్ రిజిష్ట్రారు వారి ఆఫీసులో రిజిస్ట్రేషన్ అయిన దస్తావేజు నెం.3872/1992చెందియున్నది. సదరు దస్తావేజులను ది.23-12-2025వ తేదీన పిఠాపురంలో మా ఇంటి నుండి కోటగుమ్మం సెంటర్‌కు వెళుతుండగా మార్గమధ్యంలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు అందజేయగలరు.

కరణం రాజేష్
తండ్రి: రాము, మారెమ్మ గుడి వీధి, పిఠాపురం
కాకినాడ జిల్లా, సెల్: 7993634377

ప్రకటన
మహా రాజ శ్రీ గౌరవ నియులైన జూనియర్ సివిల్ జడ్జ్ (జూనియర్ డివిజన్)ప్రత్తిపాడు
I.A.No.1059/2023 in O.S.No.303/2023

Between:-
బొట్టా నాగేశ్వరరావు ... ప్లైంటిఫ్
మరియు
పేపకాయల శ్రీనివాసరావు ....రెస్పోండెంట్

ప్లైంటిఫ్ అయిన బొట్టా నాగేశ్వరరావు S/o సత్తిబాబు, వయస్సు 39 సం॥లు, వ్యవసాయం, పేరవరం గ్రామం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.రెస్పోండెంట్ అయిన పేపకాయల శ్రీనివాసరావు S/o గంగరాజు, వయస్సు 53 సం॥లు, వ్యవసాయం, డోర్ నెం. 2-2-193/2, షిరిడినగర్, ఏలేశ్వరం గ్రామం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. అను వారి పై O.S కేసు నెం.303 /2023 గా గౌరవనియులైన జూనియర్ సివిల్ జడ్జ కోర్ట్ ప్రత్తిపాడు లో కేసు ధాఖలు చేసి ఉన్నారు.పై నెంబర్ కేసు లో కోర్టు వారి నుండి రెస్పోండెంట్ కి ఎన్నిసార్లు నోటీసులు, సమన్లు పంపిన తీసుకోకుండా కాలయాపన చేస్తునారు. రెస్పోండెంట్ హాజరు నిమిత్తం గౌరనియ కోర్టు వారు కేసు వాయిదా **08-01-2026వ** తేదినా వేసి ఉన్నారు. **ది.08-01-2026వ** తేదినా రెస్పోండెంట్ స్వయంగా కానీ, ప్లీడరు గారు ద్వారా కానీ కోర్ట్ కి హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకొనవలసిందిగా ఆ విదంగా హాజరు కాకుండా ఆక్షేపణలు తెలియచేయని యెడల రెస్పోండెంట్ పరోక్షమున కేసు తీర్మానించబడునని కోర్ట్ వారి ఆర్డర్ పై ఈ ప్రకటన ద్వారా తెలియచేయదమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డర్‌పై)
N.V.V.S.S.N.L.Devi
Advocate, Yeleswaram,
Cell.9989359545